COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ
తేదీ : డిసెంబరు 22, 2016

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

## కొవ్వాడకు భూకేటాయింపు జీవో 1179ను వెంటనే రద్దు చేయాలి

శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణువిద్యుత్ ప్లాంటు నెలకొల్పడం పేరిట ఐదు గ్రామాల్లోని 1473 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్‌పిసిఐఎల్‌కు ముందస్తుగా అప్పగించాలని ఈరోజు ప్రభుత్వం విడుదల చేసిన చట్ట విరుద్ధమైన జీవో 1179ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటుకు అణుఇంధన నియంత్రణ బోర్డు (ఎఈఆర్‌బి) ఇంతవరకు ప్రాధమికమైన అనుమతిని కూడా ఇవ్వలేదు. భూసేకరణ చట్టం (2013) ప్రకారం మొదటిగా చేయవలసిన సామాజిక ప్రభావ మదింపు నివేదిక కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించనేలేదు. కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటుకు సంబంధించిన పర్యావరణ అనుమతులకు తాజాగా దరఖాస్తు చేయవలసి ఉందని డిసెంబరు 15న రాజ్యసభలో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటు నిర్మాణానికి, అందుకోసం భూమి సేకరించడానికి చట్టప్రకారం ఇంతవరకు ఎలాంటి ప్రాధమిక అనుమతులు కూడా లేవు. అలాంటిది ఏకపక్షంగా భూమి ముందస్తు అప్పగింతకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం (1986), భూసేకరణ చట్టం (2013)లను ఉల్లంఘించడమే. కనుక వెంటనే జివోను రద్దు చేయాలని, అణువిద్యుత్ ప్లాంటు ప్రతిపాదనను విరమించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి